


22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక





ఆదివారం 17-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 45 రూ॥ 6.00







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888






ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive



# 34 వరకు సీఎం .. తర్వాత పీఎం!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## రాసిపెట్టుకోండి.. వీడియో దాచి పెట్టుకోండి

## నేనే రాజు..నేనే మంత్రి అని చెప్పిన ధైర్యవంతుడు

- ఈ పదేళ్లు తెలంగాణాకు రేవంత్ రెడ్డే సీఎం.
- రేవంత్ రెడ్డి నోటి వెంట మరో సారి స్పష్టం.
- ఇప్పటికే ఈ విషయం పదుల సార్లు చెప్పిన సీఎం.
- సీఎం అయిన తొలి రోజునుంచి ఇదే మాట పదే పదే చెప్పడం.
- అధిష్టానం కూడా మౌనం అంగీకారం.
- సీఎం రేవంత్ రెడ్డి మీద అధిష్టానానికి ఎంతో నమ్మకం.
- పార్టీని అధికారం లోకి తీసుకొచ్చే శక్తి వున్న ఏకైక నాయకత్వం సీఎం.
- ఇప్పటికే తన మాట నిల బెట్టుకున్నారు.
- పార్టీని అధికారం లోకి తీసుకొస్తానని మాట ఇచ్చారు.
- అన్నట్లుగానే గత ఎన్నికలలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు.
- వచ్చే ఎన్నికలలో కూడా అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత నాదే అని చెప్పారు.
- మళ్ళీ నేనే సీఎం.. పదేళ్లు పాలన నాకే సొంతం.
- రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలు అధిష్టానంకు కూడా తెలుసు.
- పదేళ్ల తర్వాత కూడా మూడో సారి తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారం లోకి తెస్తా!
- జాతీయ రాజకీయాలలోకి వెళ్తా..
- రేవంత్ రెడ్డి పట్టువదలని విక్రమార్కుడు.
- అప్పుడు చాలా మంది నాయకులు రేవంత్ వైపు జాలిగా చూశారు.
- 20 ఏళ్ల క్రితమే తాను సీఎం అవుతా అని ప్రకటించారు.
- అదే నాయకులు రేవంత్ అనుకున్నది సాధిస్తాడని కొనియాడుతున్నారు.
- 2034 తర్వాత పీఎం కూడా కావొచ్చని అనుకుంటున్నారు.
- కాంగ్రెస్ పార్టీలో కనిపించే ఏకైక దీరుడు.
- ఇలా చెప్పిన వారు గతంలో కాంగ్రెస్ లో ఎవరూ లేరు.
- పెద్ద పెద్ద నాయకులు కూడా తమ లక్ష్యన్ని ఇలా చెప్పలేదు.

హైదరాబాద్, నేటిధాత్రి:

చెప్పే మాట , వేసే అడుగు స్పష్టంగా వుండాలి. ఆత్మవిశ్వాసం నిండిందై వుండాలి. అంతే కాకుండా నాయకుడు అనేవారు మాట తప్ప కుండా మడమ తిప్పకుండా వుండాలి. ప్రజలకు ఇచ్చిన మాటనే కాదు, తన హృదయానికి చెప్పుకున్న మాట కూడా మర్చిపోకూడదు. అప్పుడే ఆ నాయకుడు వెలుగొందుతాడు. ప్రజా నాయకుడౌతారు. అలా పూర్తి నమ్మకం, ఆత్మవిశ్వాసం నిండిన నాయకుడిగా తెలంగాణ సిఎం. రేవంత్ రెడ్డి కనిపిస్తారు. రాజకీయాల్లోకి రావాలనుకునే నేటి తరం యువత ఆయన మాటను అనుసరిస్తే చాలు. ఎందుకంటే ప్రతి వ్యక్తికి ఒక లక్ష్యం వుండాలి. ఆ లక్ష్య సాధన కోసం కలలు గనడం కాదు, కార్యాచరణ వుండాలి. అప్పుడే విజయం వరిస్తుంది. అలా చిన్న నాడే సిఎం. రేవంత్‌రెడ్డి తన లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నారు. అడుగులు వేయడం మొదలు పెట్టారు. ఎక్కడా అలసిపోలేదు. అలుపు కోరుకోలేదు. వెనక్కి తిరిగి చూడాలనుకోలేదు. పర్వతం ఎక్కాలనుకున్నప్పుడు రాళ్లు, రప్పలు అనేకం వుంటాయి. అడవి దాటాలనుకున్నప్పుడు ముళ్లదారులే కనిపిస్తాయి. క్రూర మృగాలు కూడా ఎదురొస్తాయి. వాటి నుంచి తప్పించుకొని వెళ్లాలి. రాజకీయాలు కూడా అంతే. ఆ మార్గం అంత సులువైంది కాదు. రాచ బాట అసలే కాదు. లక్షల మందిలో ఏ ఒక్కరికో దారి పడినా, ప్రతిసారి గెలవడం అనేది అందరికీ సాధ్యం కాదు. అలా ఒక లక్ష్యాన్ని నిర్ధేశించకున్న ఏకైక నాయకుడు తెలంగాణ రాజకీయాల్లో సిఎం. రేవంత్‌రెడ్డి మాత్రమే. రాజకీయాల్లో చేరిన వారంతా ఉన్నత స్ధానం చేరుకోవాలనుకుంటారు. కాని రేవంత్‌రెడ్డి అంతుకు భిన్నమేమీ కాదు. కాని తాను ఎప్పటికైనా సరే సిఎం. కావాలనుకున్నారు. అది కూడా ఉమ్మడి రాష్ట్రంలో కల గన్నాడు. అందుకు అడుగులు వేశారు. కాలం కలిసి వస్తే ఉమ్మడిరాష్ట్రంలోనే సిఎం.కాలనుకున్నారు. కాని తెలంగాణ వస్తుంది? తాను సిఎం. కావాలని అనుకోలేదు. కాని లక్ష్యం మాత్రం సిఎం. పదవి నిర్ధేశించుకొని రాజకీయం మొదలు పెట్టారు. అలా ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చారు. కాలానుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ వచ్చారు. ఎక్కడ ఏ పొరపాటు జరిగినా ఆయన తన లక్ష్యం నెరవేరేది కాదు. ఆనాడే బిఆర్‌ఎస్‌లో వుంటే ఈ స్ధాయి వచ్చేవారు కాదు. అలా కాలాన్ని కూడా తన వైపు తిప్పుకుంటూ ఎదిగారు. తెలుగుదేశంలో ఎదిగారు. కాంగ్రెస్‌కు దారి చూపే నాయకుడయ్యారు. కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి, గెలుపు బాద్యతలు తన భుజాన వేసుకున్నారు. చిన్న వయసులో మోయలేని భారం ఎత్తుకున్నారు. అందుకు చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సుఖపడతారనే సామెతను ఇలా కూడా రాజకీయాల్లో సిఎం.రేవంత్‌రెడ్డి నిజం చేశారు. ఆదర్శంగా నిలిచారు. అయితే ఇప్పుడు ఆయన మరో లక్ష్యం వైపు చూస్తున్నట్లున్నారు. గతంలో ఓ సందర్భంలో స్వయంగా సిఎం. రేవంత్‌రెడ్డి చెప్పారు. తాను ఏం చేయాలనుకునే పని, చెపట్టాలనుకునే కర్తవ్యం గురించి ఐదు సంవత్సరాల ముందే ప్రణాళిక రచించి పెట్టుకుంటారు. అలా ప్రణాళికా బద్దమైన భవిష్యత్తును ఆయన తీర్చిదిద్దుకుంటూ వస్తున్నారు. రాజకీయాల్లో అనుకోని సంఘటనలు అనేకం ఎదురౌతుంటాయి. ఎదురుతెన్నులు ఆత్మవిశ్వాసం దెబ్బతీస్తాయి. అయినా వాటిని ఎదిరించి నిలబడినప్పుడే గెలుపు ముంగిట్లో వాలుతుంది. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి తన సొంత కొడంగల్ నియోజకవర్గంలో ఓడిపోయారు. బిఆర్‌ఎస్ వాళ్లు ఇక రేవంత్‌రెడ్డి పని అయిపోయిందని సంకలు గుద్దుకున్నారు. కాని పులి ఒక అడుగు వెనక్కి వేసిందంటే, పది అడుగుల దూరం పంజా విసురుతుందన్న సంగతిని బిఆర్‌ఎస్ నాయకులు మర్చిపోయారు. ఒక్క ఓటమి వల్ల సిఎం. రేవంత్‌రెడ్డిలో మరింత కసి పెరిగింది. లక్ష్యం వైపు దృష్టి తీక్షణమైనమైంది. అంతే మల్కాజిగిరి ప్రజలు ఆదరించారు. తెలంగాణలో ఆ సమయంలో ప్రశ్నించే గొంతు ఒక్క రేవంత్‌రెడ్డే అని ప్రజలు నిర్ణయం తీసుకున్నారు. రేవంత్ రెడ్డి ఒక్కడే పూర్తి స్ధాయి ప్రతిపక్ష పాత్ర పోషించారు. కేసిఆర్‌కు కంటి మీద కునుకు లేకుండా చేశారు. ప్రతిపక్షాలను ఐక్యం చేయగలిగారు. సమాజంలోని వ్యవస్ధలన్నింటికీ ఏక తాటి మీదకు తేగలిగారు. అటు విద్యార్ధి లోకం, ఇటు నిరుద్యోగ సమాజం, ఉద్యమకారులను అందర్ని కలుపుకున్నారు. సమాజంలో బిఆర్‌ఎస్‌పై పోరాటం చేశారు. తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ మీద ఆలోచనలు మళ్లేలా చేశారు. అలా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆలోచనల్లోకి సిఎం.రేవంత్‌రెడ్డి చేరిపోయారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టానానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. పార్టీని గెలిపించి సిఎం. అయ్యారు. అప్పటి నుంచి ఆయన పార్టీని, ప్రభుత్వాన్ని పూర్తి స్ధాయిలో తన అదుపాజ్ఞలో పెట్టుకోగలిగారు. వచ్చే పదేళ్లు కాంగ్రెస్ పార్టీయే అదికారంలో వుంటుందని చెబుతూ వచ్చారు. ఆ పదేళ్లు తానే సిఎంగా వుంటానని చెబుతూ వస్తున్నారు. అలా ఇప్పటికి కొన్ని వందల సార్లు చెప్పారు. అలా పార్టీని కూడా ట్యూన్ చేసుకుంటూ వస్తున్నారు. 2034 వరకు తానే సిఎంగా వుంటానని చెబుతూ వస్తున్నారు. తాజాగా కూడా మరోసారి ఆ విషయాన్ని స్పష్టం చేశారు. ఎందుకంటే సిఎం. రేవంత్‌రెడ్డి చెప్పిన తర్వాత కాదనే నాయకుడు ఎవరూలేరు. ఎందుకంటే పార్టీని మూడేళ్లపాటు కష్టపడి నడిపి, ప్రజలను ఒప్పించి, మెప్పించి గెలిపించిన ఏకైక నాయకుడు సిఎం. రేవంత్ రెడ్డి. ఈ విషయం పార్టీ అధిష్టానానికి తెలుసు. అందుకే ఆయనకు అంత ప్రాధాన్యత పార్టీలో దొరుతోంది. పార్టీ పెద్దల ఆశీస్సులు లేకుండా సిఎం. రేవంత్‌రెడ్డి ఆ మాట చెప్పలేరు. ఇక్కడ విశేషమేమిటంటే గత అరవై సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రలో ఏ నాయకుడు తానే సిఎం. అని చెప్పలేదు. ఏ ఎన్నిక ముందు కూడా ఆ మాట చెప్పలేదు. ఒకసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం.అయిన తర్వాత వరుసగా పదేళ్లు నేనే సిఎం. అని ఏ ఒక్కరు చెప్పలేదు. ఎంతో బలమైన నాయకులుగా పేరున్న వారు కూడా ఉమ్మడి రాష్ట్రంలో అలా చెప్పి గెలిచింది లేదు. గెలిచినా ఐదేళు పూర్తి స్ధాయి సిఎం. పదవి నిర్వహించిన వారు లేరు. కేవలం ఒక్క వైఎస్ మాత్రమే ఐదేళ్లు పరిపాలన చేశారు. కాని ఆయన కూడా నేనే సిఎం. అని ఏనాడు చెప్పలేదు. పార్టీ నిర్ణయం శిరసావహసిస్తాను. అని మాత్రమే చెప్పేవారు. కాని ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమే చెప్పలగుతున్నారు. అయితే సిఎం.రేవంత్ రెడ్డి ఈ పదేళ్లపాటు తానే పరిపాలించి, 2034లో కాంగ్రెస్‌ను మూడో సారి అధికారంలోకి తీసుకొస్తానని కూడా చెబుతున్నారు. ఆ గెలుపు తర్వాత తాను డిల్లీ రాజకీయాల్లోకి వెళ్తానని అంటున్నారు. అంటే జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తానని చెబుతున్నారు. కేంద్రంలో ఎంత పెద్ద కీలకమైన మంత్రి పదవి నిర్వహించినా,ఒక రాష్ట్రానికి సిఎం. కావాలన్న కోరిక అందరికీ వుంటుంది. ఒక రాష్ట్రానికి సిఎం.గా సేవలందించిన నాయకులకు జాతీయ స్ధాయిలో మంత్రి పదవి అనేది చాలా చిన్న విషయం. అందువల్ల ఆయన జాతీయ స్ధాయి రాజకీయాలు అంటేనే ఇక అతిపెద్ద పదవి నిర్వహిస్తానని చెప్పకనే చెప్పారు. పదేళ్ల పాటు తెలంగాణకు సిఎంగా వుంటాను. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారు. ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్తాను. కాలాన్ని తన వైపు తిప్పుకొని ప్రదాని అవుతాను.దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తానని చెప్పకనే చెప్పారు.అలా ఆశించడం తప్పుకాదు. ఆలోచించడం అసలే తప్పు కాదు.అందుకే ఏ రంగం ఎంచుకున్నా ఆ రంగంలో అత్యున్న స్ధాయికి చేరుకోవాలనుకోవడం అతి విశ్వాసం కాకుండా, రేవంత్‌లా ఆత్మవిశ్వాసంతో సాగితే ఏదైనా సాద్యమే. ఎంత పెద్ద పదవైనా సొంతమే!!




22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక





ఆదివారం 17-05-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 45 రూ॥ 6.00






# ఆర్థిక కార్యాచరణ అత్యావసరం!

## ఎన్నికల విజయానికంటే ఆర్థిక సంక్షోభమే పెద్ద సవాల్

- పెరుగుతున్న ధరలు.. ప్రజల్లో ఆందోళన
- యుద్ధ ప్రభావంతో చమురు సంక్షోభం
- రూపాయి పతనం.. విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి
- దిగుమతుల భారంతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలు
- రైతుకు గిట్టుబాటు లేదు.. వినియోగదారుడికి ఊరట లేదు
- నిత్యావసర దిగుమతులపై నియంత్రణ అవసరం
- ప్రభుత్వ ఖర్చుల్లో పొదుపు తప్పనిసరి
- కాన్వాయ్‌ల దుబారా తగ్గించాలని సూచన
- ఆర్థిక నిపుణులతో సమిష్టి చర్చల అవసరం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై దృష్టి
- ప్రజల సూచనలతోనే ఆర్థిక సంస్కరణలు
- రూపాయి స్థిరీకరణకు అత్యవసర చర్యలు అవసరం

## సంక్షోభ నివారణకు కఠిన నిర్ణయాలే మార్గం

డెస్క్, నేటిధాత్రి:

నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బీజేపీలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్‌లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బీజేపీలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బీజేపీ సిద్ధంగా లేదు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం, ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాలను ఎదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి.

ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపివేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనమవుతుందన్న కఠోర సత్యాన్ని మోదీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోదీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో


12లో

# నెదర్లాండ్స్ పర్యాటనలో ప్రధాని మోదీ





- మోదీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం
- సెమీకండక్టర్ల విషయంలో భారత్ దూసుకెళ్తోందన్న ప్రధాని
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని వెల్లడి



## మన సంస్కృతి, సంప్రదాయాలు చిరస్మరణీయమని వ్యాఖ్య

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం నాలుగు

12లో



# బంగారం ధరల్లో పతనం



## పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

- రూపాయి మారకం కనిష్టానికి చేరిక
- రూ.96 మార్క్ దాటిన డాలర్
- హైదరాబాద్‌లో పసిడి ధర పడిపోవు
- ఆర్‌బీఐ జోక్యంతో రూపాయి కాస్త కోలుకుంది
- చమురు ధరల ప్రభావం ఆర్థిక రంగంపై తీవ్రం
- విదేశీ పెట్టుబడుల ఉపసంహరణతో ఒత్తిడి
- 6 రోజుల్లో 2 శాతం పడిపోయిన రూపాయి
- వెండి ధరల్లో భారీ కోత
- డాలర్ బలోపేతంతో మార్కెట్ల ఆందోళన

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు అమెరికా రుణ పత్రాలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి.

12లో

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు



- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణమంటూ ఎక్స్‌లో సీఎం రేవంత్ పోస్ట్

హైదరాబాద్, నేటిధాత్రి:

పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏమాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.

మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాబట్టే నినాదమే తప్ప ఫలితాలు తీసుకొచ్చిన విధానం కాదని తేలిపోయిందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని, యువతకు ఉపాధి గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు.

రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని, ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం సామాన్యుల నడ్డి విరిచడమే అంటూ విరుచుకుపడ్డారు.

ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదేపదే ప్రకటించిందని గుర్తుచేశారు.

ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమేనని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని, ఇది విశ్వాసఘాతుకమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత

- 22నాటి మ్యాచ్ కోసం నకిలీ యాప్‌లు
- జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన సీపీ



హైదరాబాద్, నేటిధాత్రి:

మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్‌ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న

12లో



# పేదరికంలేని సమాజం లక్ష్యం

- స్వచ్ఛత మన జీవితంలో భాగం కావాలి
- ఎక్కువ మంది పిల్లలే మనకు సంపద

## స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

శ్రీకాకుళం, నేటిధాత్రి:

పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు



వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది.

గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు.

ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు.

గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే.



# విషాదకర ఘటన

## బోరుబావిలో పడ్డ మనవడు ...రక్షించబోయిన తాత మృతి



నల్లగొండ, నేటిధాత్రి:

మిర్యాలగూడ మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మనుమడిని కాపాడబోయి తాత మృతిచెందిన విషాద సంఘటన మిర్యాలగూడ రూరల్ మండలం యాదగిరిపల్లిలో చోటుచేసుకుంది.

మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బోరు బావి పక్కన సుమారు 12 అడుగుల గోతి ఏర్పడింది. గ్రామానికి చెందిన వెంకన్న శనివారం

12లో

# తమిళనాడు సీఎం, మంత్రులకు శాఖల కేటాయింపు

- విజయ్ వద్దే హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
- సెంగొట్టయ్యన్‌కు ఆర్థిక శాఖ కేటాయింపు





చెన్నై, నేటిధాత్రి:

ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్. ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జున్‌కు కేటాయించారు. ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి. అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ. సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి. వెంకటరమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖలను ఆర్. నిర్మల్ కుమార్‌కు కేటాయించారు.

స్కూల్ ఎడ్యుకేషన్, తమిళ అభివృద్ధి, సమాచార ప్రచార శాఖ, కల్చర్, ఫిల్మ్ టెక్నాలజీ శాఖలను రాజ్ మోహన్‌కు అప్పగించారు. మైన్స్ అండ్ మినరల్స్ శాఖను డాక్టర్ టి.కె. ప్రభుకు కేటాయించగా.. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ శాఖల బాధ్యతలను సెల్వి ఎస్. కీర్తనకు అప్పగించారు.

ఆయా శాఖలను మంత్రులకు కేటాయిస్తూ లోక్ భవన్ ప్రకటన విడుదల చేసింది. తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.

ఎన్. ఆనంద్, ఆదవ్ అర్జున్, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, పి. వెంకటరమణన్, ఆర్. నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె. ప్రభు, ఎస్. కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.




నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక





ఆదివారం 17-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 45 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో

# నేటిధాత్రి






పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు"**.

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం **"నేటిధాత్రి"** తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం **"నేటిధాత్రి"** అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు **"నేటిధాత్రి"** కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని **"నేటిధాత్రి"** పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...



**అక్షర వేడుకతో...**

మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్

neti_dhatri | Netidhatri TV | netidhatri | Netidhatri News | 17-05-2026 | నేటిధాత్రి

# గ్రామీణ ఉపాధి నుంచి గ్రామీణ అభివృద్ధి దిశగా


ఉద్దేశం కూడా ఇందులో కనిపిస్తోంది.

అయితే ఈ కొత్త విధానంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా "మహాత్మా గాంధీ" పేరును తొలగించడం ఎందుకని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఉపాధి హామీ హక్కు బలహీనపడే ప్రమాదం ఉందనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. కేవలం అభివృద్ధి పేరుతో పేదలకు కల్పించిన చట్టబద్ధ హక్కులను తగ్గించరాదని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

ఒకవైపు గ్రామీణ పేదరిక నిర్మూలనకు ఎంజీ నరేగా కీలక పాత్ర పోషించగా, మరోవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దీర్ఘకాలికంగా బలోపేతం చేయడానికి కొత్త విధానం ప్రయత్నిస్తోంది. అందువల్ల ఈ రెండు విధానాల మధ్య అసలు తేడా "తాత్కాలిక ఉపాధి" నుంచి "శాశ్వత అభివృద్ధి" దిశగా జరిగిన మార్పులోనే కనిపిస్తోంది.

## ఎంజీ నరేగా నుంచి "వికసిత భారత్ గ్రామీణ ఉపాధి–ఆజీవికా మిషన్" వరకు

భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉపాధి హామీ పథకాలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. గ్రామీణ పేదరికం తగ్గించడం, నిరుద్యోగులకు కనీస ఆదాయ భద్రత కల్పించడం, గ్రామీణ వలసలను తగ్గించడం వంటి లక్ష్యాలతో 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం" అమలులోకి వచ్చింది. 2006 ఫిబ్రవరి 2న దేశవ్యాప్తంగా మొదటిగా 200 జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభించగా, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ఈ పథకాన్ని అమలు చేసిన తొలి జిల్లాగా నిలిచింది.

ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల ఉపాధి హామీ కల్పించడం దీని ప్రధాన లక్ష్యం. చెరువుల తవ్వకం, కాలువల నిర్మాణం, గ్రామీణ రహదారులు, చెక్‌డ్యామ్‌లు, భూసంరక్షణ పనులు వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయి. మహిళలకు కనీసం మూడొంతుల భాగస్వామ్యం కల్పించడం ఈ పథకంలోని మరో ముఖ్యాంశం.

అయితే కాలక్రమేణా ఈ పథకంపై అనేక విమర్శలు వచ్చాయి. నకిలీ హాజరు పట్టికలు, అవినీతి, పనుల నాణ్యత లోపం, వేతనాల ఆలస్యం వంటి సమస్యలు పథక ప్రభావాన్ని తగ్గించాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కేవలం తాత్కాలిక ఉపాధితో ముందుకు తీసుకెళ్లలేమనే భావన కేంద్ర ప్రభుత్వంలో బలపడింది. ఈ నేపథ్యంలోనే "వికసిత భారత్ గ్రామీణ ఉపాధి–ఆజీవికా మిషన్" అనే కొత్త చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

ఈ కొత్త విధానం ఉపాధిని మాత్రమే కాకుండా గ్రామీణాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకోవడం విశేషం. "ఉపాధి హక్కు" అనే భావన నుంచి "ఉత్పాదక గ్రామీణాభివృద్ధి" అనే దిశగా మార్పు తీసుకురావాలన్నదే దీని ప్రధాన ఉద్దేశ్యం. ప్రతిపాదిత కొత్త చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల ఉపాధి కల్పించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంటోంది.




కొత్త పథకంలో సాంకేతికతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వబడింది. కృత్రిమ మేధస్సు ఆధారిత పర్యవేక్షణ, భౌగోళిక గుర్తింపు వ్యవస్థలు, ప్రత్యక్ష డిజిటల్ హాజరు, భౌగోళిక గుర్తింపుతో పనుల పర్యవేక్షణ వంటి అంశాలు ఇందులో కీలకంగా మారనున్నాయి. వేతనాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధానం ద్వారా పారదర్శకత పెంపొందించాలనే ప్రయత్నం కనిపిస్తోంది.

అలాగే ఈ పథకం గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారిస్తోంది. డిజిటల్ గ్రామ కేంద్రాలు, సౌరశక్తి ప్రాజెక్టులు, వర్షపు నీటి సంరక్షణ, పచ్చశక్తి కార్యక్రమాలు, గ్రామీణ సరకు రవాణా కేంద్రాలు వంటి ఉత్పాదక పనులు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి దోహదపడతాయి. గ్రామీణ మహిళల స్వయం సహాయక సంఘాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా మహిళా సాధికారతను బలోపేతం చేయాలనే

మొత్తంగా చూస్తే, భారత గ్రామీణ విధానాల్లో ఇది ఒక పెద్ద మార్పుకు సంకేతంగా భావించవచ్చు. అయితే అభివృద్ధి, సాంకేతికత, పారదర్శకత అనే లక్ష్యాలతో పాటు పేదల ఉపాధి హక్కులను కూడా సమానంగా కాపాడగలిగితేనే ఈ కొత్త విధానం నిజమైన విజయాన్ని సాధించగలదు.



ఎల్తూరి వేణు
కాకతీయ యూనివర్సిటీ..

# మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి
- మంత్రి సీతక్క సూచన




హైదరాబాద్, నేటిధాత్రి:

ఉద్యోగులు హక్కులతో పాటు విధులను కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కల్పించేందుకు స్త్రీనిధి ఏర్పాటైందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలను స్త్రీనిధి పంపిణీ చేసిందని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలని ఆకాంక్షించారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీనిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠ దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ అని చెప్పారు. స్త్రీనిధిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వమని పేర్కొన్నారు. స్త్రీనిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషి చేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

# నాకూ ఓ మంత్రి పదవి ఇవ్వండి

## రాహుల్‌ను కోరిన పరిగి ఎమ్మెల్యే




న్యూఢిల్లీ, నేటిధాత్రి:

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిసినట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని, రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని రామ్మోహన్ రెడ్డి చెప్పారు. గతంలో రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీలిమిటేషన్‌లో భాగంగా జిల్లాలో 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ కుటుంబం మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే పని చేస్తోందని, బూత్ స్థాయి నుంచి తాను పని చేసినట్లు గుర్తు చేశారు. నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశానని, పార్టీ అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి పదవి కోసం రాహుల్ గాంధీకి వినతి సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మంత్రి పదవి వచ్చేలా రాహుల్ గాంధీతో మాట్లాడి అవకాశం కల్పిస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నీట్ పేపర్ లీక్ వ్యవహారం

- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోదీని డిమాండ్ చేసిన రాహుల్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై శనివారం విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై స్పందించడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు.

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ–కమ్–ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21న తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లు కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరు అయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో పంపిణీ అయిన విషయం యావత్ దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, యూనివర్సిటీ అధికారుల కుమ్మక్కు వల్లే విద్యావ్యవస్థకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వారైతే చాలని దేశానికి తెలుసునని వ్యాఖ్యానించారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని ఆరోపించారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

# సీబీఎస్‌ఈ లాంగ్వేజ్ విధానంలో మార్పులు

## త్రిభాషా సూత్రం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు

## ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన సిలబస్‌కు లోబడి మార్పు




న్యూఢిల్లీ, నేటిధాత్రి:

దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) పాఠశాలల్లో లాంగ్వేజ్ విధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. రాబోయే 2026 జూలై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్‌ఈ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. 2026–27 విద్యా సంవత్సరానికి గాను ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్‌లోనే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జూలై నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు.

కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే, మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడే దానికి అనుమతి ఉంటుంది. లేదా విదేశీ భాషను నాలుగో అదనపు భాషగా ఎంచుకోవచ్చు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు. పాఠశాల స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి.

మిడిల్ స్టేజ్ (మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాల్లో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి పాఠ్యపుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని పాఠశాలలను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను 2026 జూన్ 15 నాటికి సీబీఎస్‌ఈ విడుదల చేయనుంది. జూలై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి పాఠ్యపుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది.

# టి. పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నేటిధాత్రి ఐనవోలు :

హనుమకొండ జిల్లా, అయినవోలు మండలం పంతిని గ్రామంలో జన్మించిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన సేవలను కొనియాడారు. సామాన్య కాంగ్రెస్ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బండి సుధాకర్, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ తన కృషి, పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధతతో ఈరోజు టీపీసీసీ అధికార ప్రతినిధి స్థాయికి ఎదగడం యువతకు ఆదర్శంగా నిలిచిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం శ్రమించిన సుధాకర్, ప్రజా సమస్యలపై తనదైన శైలిలో స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కార్యకర్తలు తెలిపారు. అలాగే పేదలు, నిరుద్యోగ యువత, రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన బండి సుధాకర్‌కు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని ఆకాంక్షిస్తూ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉన్నత విద్యలో ఏఐ వినియోగం అవసరం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం




పరకాల,నేటిధాత్రి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల,పరకాలలో విద్యా వారోత్సవాల సందర్భంగా ఆరో రోజు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ ఇన్నోవేషన్'' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు రంగంలో ప్రతిరోజూ కొత్త ఆవిష్కరణలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.పదిమంది చేసే పనిని ఒక ఏఐ టూల్ ద్వారా పూర్తి చేసే స్థాయికి సాంకేతికత అభివృద్ధి చెందిందన్నారు.ఏఐ వల్ల కొన్ని ఉద్యోగ అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ కొత్త ఉద్యోగాలు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.వ్యక్తిగత సమాచార భద్రత దృష్ట్యా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ డాక్టర్ జి.రాజేశ్వర్ కుమార్ ఉన్నత విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర"పై విద్యార్థులు,అధ్యాపకులకు అవగాహన కల్పించారు.ఏఐ టూల్స్ ద్వారా బోధన,పరిశోధన రంగాల్లో వేగవంతంగా పనిచేయవచ్చని తెలిపారు.పరిశోధనకు ఉపయోగపడే పలు ఎడ్యుకేషన్ టూల్స్‌పై ప్రయోగాత్మకంగా వివరించారు.కార్యక్రమం నిర్వాహకురాలు డాక్టర్ పావని,డాక్టర్ రాజేశ్వర్ కుమార్‌లను ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కల్పన,వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లయ్య,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ డి.సంజయ్ కుమార్‌తో పాటు పలువురు అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యుడిగా జమాలుద్దీన్ ఏకగ్రీవ ఎన్నిక

నడికూడ,నేటిధాత్రి:

హనుమకొండ జిల్లా టియు డబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నడికూడ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్(సాక్షి )మహమ్మద్ జమాలుద్దీన్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం హనుమకొండ నగరంలోని గ్రేటర్ వరంగల్ లో జరిగిన టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరికి నడికూడ మండల జర్నలిస్టులు గడ్డం బాలరాజు, నారగాని రమేష్,తోంబురపు రజినీకాంత్,బెజ్జంకి రాజేందర్,తాళ్ళ రవి, యాలాల మహేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు. తన ఎన్నికకు సహక రించిన జిల్లా కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు.



# ఈ నెల 21 నుండి సరస్వతి నది అంత్య పుష్కరాలు

## మంత్రి కొండ సురేఖ శ్రీధర్ బాబు



భూపాలపల్లి నేటిధాత్రి:

సరస్వతి నది అంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1 వరకు కాళేశ్వరం దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

ఈ పుష్కరాలలో సుమారు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమాల ఏర్పాట్లపై శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మే 21 ఉదయం 5:43 గంటలకు కాంచీ కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పుష్కర స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు రాష్ట్ర గవర్నర్ కూడా పవిత్ర స్నానంలో పాల్గొననున్నారన్నారు.

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ఆలయం పరిసరాల్లో పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇటీవల విజయవంతంగా నిర్వహించిన మేడారం జాతర తరహాలో ఈ పుష్కరాలను నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు పాల్గొని పుణ్యస్నానాలు చేయనున్నారని తెలిపారు. ఉదయం హోమాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో పారిశుధ్యం, రవాణా, తాగునీరు, భద్రత, ప్రోటోకాల్ వంటి అన్ని అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గతంలో 2012లో జరిగిన పుష్కరాలకు సుమారు 2 లక్షల మంది మాత్రమే హాజరయ్యారని, కానీ గత ఏడాది జరిగిన ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చినట్లు తెలిపారు. ఈసారి పుష్కరాలలో ప్రతిరోజూ హోమాలు, హారతులు, తెప్పోత్సవం, పిండప్రదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రత్యేక మ్యూజియంను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

రవాణా శాఖ తాత్కాలిక బస్ స్టేషన్లు, షటిల్ సేవలు ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ద్వారా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, శుభ్రత చర్యలు చేపడుతోందన్నారు. వైద్యశాఖ వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు అందించనుందని తెలిపారు

పోలీసు శాఖ పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్, సీసీ కెమెరాలు, వాచ్ టవర్లు, భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్. ముకుందరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పంచాయతి రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో పాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో యువకుని మృతదేహం.

## హత్య జరిగిన ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్





**కోదాడ, నేటిధాత్రి:** మండలం పరిధిలోని గణపవరం గ్రామ శివారులో యువకుని మృతుదేహం పడి ఉన్నదని సమాచారం రాగా కోదాడ రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. మృతుడు గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ గా గుర్తించడం జరిగినది. యువకుని హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్, కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించారు. మృతుని యొక్క వివరాలను స్థానికులను, పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్య గల కారణాలను ఛేదించి నేరానికి పాల్పడ్డ వారిని త్వరితగతిన పట్టుకోవాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపినారు. ఘటన స్థలంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేసి త్వరితగతిన కేసు ఛేదించి నేరస్థులను పట్టుకుంటాం అని ఎస్పి తెలిపారు. ఎస్పి వెంట కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్సై లు నవీన్, పరమేష్, గోపాల్ రెడ్డి, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా బొట్ల రవి ఎన్నిక.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా బొట్ల రవికి ఎస్సి సెల్ మండల అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ కొరకు నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పార్టీని అధికారం తీసుకురావడం కోసం కృషిచేసిన బొట్ల రవికి హైదరాబాదు రవీంద్ర భారతి లో ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బొట్ల రవి ని ఘనంగా సన్మానించడం జరిగింది . ఇందుకుగాను భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో భూపాలపల్లి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ అబ్జర్వర్ చేకూరి చిరంజీవి ఆధ్వర్యంలో రవి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా టౌన్ అధ్యక్షులు ఇస్లావదేవన్ గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ , జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మన్న చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి జంపన్న గారు రాష్ట్ర నాయకులు దెబ్బట రమేష్ గా, ప్రసాదు రవికుమార్ జిల్లా అడ్రస్ సిటీ అధ్యక్షులు బౌతు రమేష్, గారు బౌత్ రాజేష్, గారు బౌతు సతీష్, ఇతర కాంగ్రెస్ జిల్లా రాష్ట్ర మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకు ప్రత్యేక కమిటీ

## జీవో 679 జారీ చేసిన ప్రభుత్వం, హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు - కాంగ్రెస్ నేతలు



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ ఉద్యమకారుల సేవలను అధికారికంగా గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు నేతృత్వంలో ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ మేరకు జీవో నెంబర్ 679 జారీ చేయడంపై కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ నేత, కాంగ్రెస్ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాట ఆకాంక్షలను, అమరవీరుల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని వారు కొనియాడారు. కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు సముచిత స్థానం, గుర్తింపు లేకుండా అన్యాయం జరిగిందని ఆరోపించారు.ఉద్యమకారుల గుర్తింపునకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డిలను సభ్యులుగా నియమించడం కాంగ్రెస్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. జీవో 679 జారీతో ఉద్యమకారుల ఆత్మగౌరవం నిలబడుతుందని, కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అని వారు పేర్కొన్నారు.

# మహిళల రక్షణకు షీ టీమ్స్ సేవలు వినియోగించుకోవాలి




నర్సంపేట షీ టీమ్ ఎస్ఐ స్వాతి

**నర్సంపేట, నేటిధాత్రి:** మహిళలు, బాలికల రక్షణ కోసం షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట షీ టీమ్స్ ఎస్ఐ స్వాతి సూచించారు.నర్సంపేట పట్టణంలోని విస్డం పాఠశాలలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్, ప్రతిభా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా, మహిళలపై హింసకు వ్యతిరేకంగా శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో మాట్లాడిన ఎస్ఐ స్వాతి.. ప్రస్తుత సమాజంలో కుటుంబం నుంచి మొదలుకుని అన్నిచోట్ల మహిళలు, బాలికలను వేధించేవారి సంఖ్య పెరిగిందని అన్నారు. భౌతికంగా, ఆన్‌లైన్, సోషల్ మీడియా వేదికల ద్వారా వేధింపులు ఎక్కువవుతున్నాయని తెలిపారు. ఎవరైనా మహిళలు, పిల్లలను వేధిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధిత మహిళలు షీ టీమ్స్‌ను సంప్రదించి వివరాలు గోప్యంగా తెలియజేయవచ్చని, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.మహిళలు ఎక్కువగా పనిచేసే చోట్ల వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పెన్నం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జూలూరి రోజా రాణి, రామోజీ రోజా రాణి, వేల్పుల శ్రీలత, ఎఫ్ఎంఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, శ్రీకాంత్, ప్రతిభా సంస్థ కార్యదర్శి జి.సుదర్శన్ గౌడ్, స్వయంకృషి సంస్థ కార్యదర్శి బి.ప్రభాకర్, బోయిన వెంకటస్వామి తదితరులతో పాటు 70 మంది మహిళలు పాల్గొన్నారు.

# జన్మదిన సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య

**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య జన్మదిన వేడుకలను ఉపాధి హామీ కూలీల వద్ద ఘనంగా నిర్వహించుకున్నాడు ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం పోతిరెడ్డిపల్లి యూత్ నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి పంపిణీ చేశారు అనంతరం పలువురు మాట్లాడుతూ... గజ్జల మొగులయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడం చాలా సంతోషకరమని మరిన్ని జన్మదిన వేడుకలు ఆయన జరుపుకోవాలని గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారాలు అందివ్వాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలోయూత్ నాయకులు ఐలవేణి కుమార్,సుమన్, రమేష్, తిప్పని ప్రశాంత్, గజ్జల శ్రీకాంత్, ప్రకాశ్,సునీల్, రాకేష్, వివేక్,అభిలాష్,నితిన్, అరవింద్, బబ్బులు, శ్రీధర్, శాంతికుమార్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో మొల్లమాంబ విగ్రహం ఆవిష్కరణ



పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీ రామానంద్

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట శాలివాహన కులస్తుల ఆహ్వానం మేరకు తొలి తెలుగు కవయిత్రి కుమ్మరి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ముఖ్య అతిథిగా హాజరై శాలివాహన సంఘ సభ్యులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సరళమైన శైలిలో 'మొల్ల రామాయణం' రచించి తెలుగు జాతి కీర్తిని దశదిశలా చాటిన కుమ్మరి శాలివాహన కుల రత్నం ఆతుకూరి మొల్లమాంబ అని కొనియాడారు. నేటి సమాజంలో మహిళలు, యువత, విద్యార్థులు మొల్లమాంబ జీవితాన్ని, ఆమె పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కుమ్మరి కుల సంఘ ప్రతినిధులు, కులస్తులు పాల్గొన్నారు.


# మొబైల్ మోజులో మానవ బంధాలు మాయం

## స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలవుతున్న యువత



**పరకాల, నేటిధాత్రి:** సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనిషి జీవితం సులభతరం అవుతున్నప్పటికీ,అదే సాంకేతికత ఇప్పుడు మనిషిని మౌన బానిసగా మార్చుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ వినియోగం రోజురోజుకూ పెరుగుతుండటంతో యువత, చిన్నారులు వాస్తవ జీవితానికి దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక చిత్రం సమాజంలోని ఈ వాస్తవ పరిస్థితిని ప్రతిబింబిస్తోంది.చిత్రంలో ఒక కుక్కను గొలుసుతో కట్టేసి చూపించగా,దిగువన ఒక వ్యక్తి మొబైల్ ఛార్జింగ్ వైర్‌కు బంధింపబడి ఫోన్‌లో మునిగిపోయినట్టుగా చిత్రీకరించారు.ఈ దృశ్యం ద్వారా మనిషి ఇప్పుడు మొబైల్‌కు బానిసగా మారిపోయాడు అనే సందేశం స్పష్టంగా కనిపిస్తుంది.ప్రస్తుతం యువతలో గంటల తరబడి మొబైల్ ఫోన్ వినియోగం పెరగడంతో చదువులు,కుటుంబ సంబంధాలు,ఆరోగ్యం దెబ్బతింటున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో కూడా ఫోన్లలో గడపడం వల్ల నిద్రలేమి,మానసిక ఒత్తిడి,ఏకాగ్రత లోపం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.అదేవిధంగా చిన్నారులు బయట ఆటలు,పుస్తక పఠనం వదిలి మొబైల్ గేమ్స్,వీడియోలకే పరిమితమవుతున్న పరిస్థితి తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది.సాంకేతికతను అవసరానికి మాత్రమే ఉపయోగించి,సమయ పరిమితులు పాటించడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.స్మార్ట్‌ఫోన్ వినియోగంపై ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించి,కుటుంబ సభ్యులతో సమయం గడపడం,పుస్తక పఠనం,క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి



ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవ

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరి శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజల్ సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.అమ్మవారిని ప్రధాన ఆలయ అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు.

# జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డుల రేసులో యాదాద్రి టెంపుల్




**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదాద్రి దేవస్థానం మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 29వ జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డుల ఎంపిక ప్రక్రియలో దేవస్థానం తుది దశకు చేరుకుంది. న్యూఢిల్లీలో జరిగిన ఈ సదస్సులో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె.భవానీ శంకర్ పాల్గొని, ఆలయ డిజిటల్ సేవల పరివర్తనపై సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు.దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాల నుండి మొత్తం 802 దరఖాస్తులు రాగా, అందులో అత్యుత్తమ పనితీరు కనబరిచిన 32 ప్రాజెక్టులను మాత్రమే షార్ట్ లిస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి యాదగిరిగుట్ట దేవస్థానం చోటు దక్కించుకోవడం విశేషం. రెండవ దశలో భాగంగా, 2026 ఏప్రిల్ 8, 19వ తేదీలలో జాతీయ అవార్డుల బృందం యాదగిరిగుట్టను ప్రత్యక్షంగా సందర్శించి డిజిటల్ సేవల అమలును పరిశీలించింది. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా ఎంపికైన దేవస్థానం బృందం గురువారం ఢిల్లీలో జ్యూరీ సభ్యుల ముందు తుది ప్రజెంటేషన్ ఇచ్చింది.ప్రాజెక్ట్ హెడ్ వివరించిన అంశాలపై జ్యూరీ సానుకూలత వ్యక్తం చేసింది. యాదగిరి గుట్ట దేవస్థానం భక్తులకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు వినూత్న డిజిటల్ విధానాలను అమలు చేస్తోంది. ఆన్లైన్ దర్శనం టికెట్లు, ప్రసాదం వితరణ, వసతి గదుల బుకింగ్, క్యూ మేనేజ్మెంట్ తీసుకువచ్చిన సాంకేతిక మార్పులు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నాయి. తెలంగాణ తిరుపతిగా ఖ్యాతి గడిస్తున్న యాదగిరిగుట్ట దేవస్థానం, భక్తుల సౌలభ్యం కోసం ఐటీ రంగంలో చేస్తున్న కృషికి ఈ గుర్తింపు దక్కడం గర్వకారణం. ఈ జాతీయ స్థాయి గుర్తింపు దేవస్థాన గౌరవాన్ని మరింత పెంచింది. కాగా, డిజిటల్ పరివర్తన ద్వారా సమర్థవంతమైన పాలనను అందిస్తున్న యాదగిరిగుట్ట దేవస్థానం, ఈ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుంటుందన్న ధీమాతో అధికారులు ఉన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ కార్యక్రమంపై అవగాహన....



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లోని స్థానిక ప్రాథమిక వైద్యశాలలో. జిల్లా వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్యాధికారి రజిత మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణకు ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇండ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జ్వరం తలనొప్పి ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని. గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ఆరోగ్యశాఖ సిబ్బందికి సహకరించాలని. గ్రామంలో ఏమైనా సమస్యలు పరిసరాలు శుభ్రంగా లేనిచో సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని. ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే గ్రామంలోని ఆశ వర్కర్ల గాని సంప్రదించి గ్రామపంచాయతీ సిబ్బందికి. సమాచారం అందించి గ్రామాలలో వాడ.వాడల చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. తంగలపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజశీ. పద్మ నగర్ గ్రామ సర్పంచ్ మోర నిర్మల. వైద్య అధికారి గ్రామపంచాయతీ సిబ్బంది వైద్యశాల సిబ్బంది ఆశ వర్కర్లు అధికారులు పాల్గొన్నారు

# తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నార్కోటిక్ జాగిలాలతో విస్తృత తనిఖీలు..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి .గితె. ఆదేశాల మేరకు ఈరోజు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కిరాణా షాప్ పాన్ షాప్ లతో పాటు బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో పరిసరాల్లో విశృతతనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయి సరఫరా వినియోగాన్ని పూర్తిగా నిర్మించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు అందులో భాగంగానే పాన్ షాపులు కిరాణా దుకాణాలు బస్టాండు ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలతో తరచూ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ జిల్లాలోని విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజల కు. యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు. తెలియజేశారు ఎవరైనా వ్యక్తుల వద్ద పాన్ షాపులు కిరాణా దుకాణం లేదా ఇతర షాపుల్లో ప్రభుత్వం నిషేధించినగంజాయి మత్తుపారుదల నిల్వ ఉంచిన లేదా విక్రయించినట్లు సమాచారం తెలిసిన వెంటనే. 100.కు. లేదా 112.కు. అందించాలని లేదా మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు ప్రజల సహకారంతో మత్తు పదార్థాల నిర్వహణ భద్రత చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు...




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం నర్సింహులపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో హాస్పిటల్ మెయిన్ చీఫ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తమ సామాజిక బాధ్యత అని భావిస్తున్నామని. పండుగల సెలవులు అనే తేడా లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని. అవసరమైతే రోగులను పరీక్షించి కరీంనగర్లోని మేడి కవర్ ఆసుపత్రికి తరలించి ఆధునిక వైద్యం అందిస్తామని తెలుపుతూ. మేడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత శిబిరం నిర్వహించగా అందులో సుమారు 150 మందికి పైగా రోగులకు పరీక్షించి నిపుణులైన వైద్యులచే సేవలు అందించామని. అలాగే అవసరమైన వారికి షుగర్ బీపీ. ఈసీజీ. ట్రూడికో. వంటి కీలక పరీక్షలు నిర్వహించి తక్షణశీ నిర్ధారణ చేశామని. పరీక్షలు చేయించుకున్న వారికి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి లింగారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా న్యాయ్యమైన వైద్య సేవలు అందించిన మెడికల్ ఆసుపత్రి యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత శిబిరంలో మెడికల్ మార్కెటింగ్ మేనేజర్ కోటా కరుణాకర్. అబ్దుల్ వకీల్. శ్రీకాంత్. లక్ష్మీ రాజం. వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి పరిరక్షణ సమితి

## కొండపైన వర్తక సంఘం రద్దు చేయాలి



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన ఎన్నో సంవత్సరములుగా కొనసాగుతున్న వర్తక సంఘం రద్దు చేసి టెండర్ వేయాలని కోరుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ కొండా సురేఖ గారిని మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు




# పావలా శ్యామలకు దిల్ రాజు సాయం



టాలీవుడ్ లేడీ కమెడియన్ పావలా శ్యామల దీనస్థితిలో ఉన్న విషయం తెల్సిందే. ఒకప్పుడు స్టార్ కమెడియన్ గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె చివరి రోజుల్లో నరకం చూస్తోంది. ఆదరించేవారు లేక, చేతిలో డబ్బులేక ఆర్కే ఫౌండేషన్ లో తలదాచుకుంటుంది. ఇక గుండె సమస్యతో కొట్టుమిట్టాడుతోన్న పావలా శ్యామల, ఆమె కూతురు కూకట్ పల్లిలోని ఒక హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం వెళ్లగా.. వారు డబ్బు లేదని వెనక్కి పంపారు. ఎక్కడకు తీసుకెళ్ళాలో తెలియని క్యాబ్ డ్రైవర్ వారిని గత రాత్రి నడిరోడ్డుపై వదిలేసి వెళ్ళిపోయాడు. ఇక ఆమెను గుర్తించిన స్థానికులు.. పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి పావలా శ్యామలను ఆర్కే ఫౌండేషన్ కి తరలించారు.

పావలా శ్యామల నడిరోడ్డుపై దిక్కులేని స్థితిలో ఉన్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చాలామంది ఇండస్ట్రీ పెద్దలు ఎవరైనా ఆదుకోవాలని కామెంట్స్ చేశారు. ఇక ఈ వార్త విన్న నిర్మాత దిల్ రాజు గొప్ప మనసు చాటుకున్నాడు. పావలా శ్యామలకు ఆర్థిక సాయం అందించాడు. తల్లీకూతురిని ఒక రూమ్ కి తరలించి వారికి అన్ని సమకూర్చేలా చేశాడు.

ఇక తమకు ఆపన్న హస్తం అందించిన దిల్ రాజుకు పావలా శ్యామల కృతజ్ఞతలు తెలిపింది. దిల్ రాజు మేలు ఎప్పటికీ మర్చిపోలేను అని చెప్పింది. దిల్ రాజు కి మా కష్టం చెప్పుకుంటే ఖచ్చితంగా సహాయం చేస్తాడని మా అమ్మ అన్ని ఇంటర్వ్యూలలో చెప్పింది.. ఇప్పటికీ మీ వద్దకు వచ్చింది. మీరు మాకు దేవుడితో సమానం అంటూ పావలా శ్యామల కూతురు తెలిపింది. ఈ విషయం తెలియడంతో దిల్ రాజు నిజంగానే దిల్ ఉన్న రాజు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


# పూర్తి కావస్తున్న మిథికల్ థ్రిల్లర్ వృషకర్మ!



తండేల్' మూవీతో మరోసారి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన నాగ చైతన్య ప్రస్తుతం మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' లో నటిస్తున్నాడు. తన తొలి బ్లాక్‌బస్టర్ 'విరూపాక్ష'తో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, స్పర్శ్ శ్రీవాస్తవ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎస్‌వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని బాపినీడు సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ 20 మిలియన్ వ్యూస్ దాటి దేశవ్యాప్తంగా ఈ చిత్రంపై ఆసక్తి రేకెత్తించింది. ప్రస్తుతం 'వృషకర్మ' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. తాజాగా రాజస్థాన్‌లో జరిగిన భారీ షెడ్యూల్‌కు సంబంధించిన బీహైండ్ ది సీన్స్ స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. రాజభవనాలు, పురాతన శిల్పకళతో అలరారుతున్న లొకేషన్స్‌లో చిత్రీకరించిన కీలక సన్నివేశాలు సినిమాకి ఉన్న భారీ విజువల్ స్కేల్‌ను చూపిస్తున్నాయి. ప్రధాన నటీనటులంతా పాల్గొన్న ఈ షెడ్యూల్ కథలో కీలకంగా ఉండబోతుంది.

ఈ స్టిల్స్ ద్వారా సినిమాకి ఉన్న మిస్టిక్ టోన్, గ్రాండియర్ మరింత స్పష్టమవుతోంది. షూటింగ్ ముగింపు దశకు చేరుకోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. భారీ స్థాయిలో సిజీఐ, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్ ఉపయోగిస్తూ భారతీయ ప్రేక్షకులకు ఎప్పుడూ చూడని సినీ అనుభూతిని అందించేందుకు టీమ్ పని చేస్తోంది. మిస్టికల్ ఎలిమెంట్స్‌ను రిచ్ డీటైలింగ్‌తో, ఇమర్సివ్ వరల్డ్ బిల్డింగ్‌తో అద్భుతంగా తెరపై ఆవిష్కరించబోతున్నారు. 'వృషకర్మ' చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సినిమాటోగ్రాఫర్ రాగుల్ డి హెరియన్ అద్భుతమైన విజువల్ స్టైల్‌ను అందిస్తుండగా, అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ శ్రీనాగేంద్ర తంగాల ఈ చిత్రంలోని మిస్టిక్ ప్రపంచాన్ని అద్భుతంగా తీర్చిదిద్దు తున్నారు. ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్.

# పోలీస్ యూనిఫామ్‌తో అసభ్యకర సందేశాలు.. నెటిజన్‌కు చుక్కలు చూపించిన కన్నడ నటి చైత్ర అచార్!






సోషల్ మీడియాలో తనకు ఎదురైన ఆన్‌లైన్ వేధింపులపై కన్నడ నటి, సింగర్, 'సప్త సాగరాలు దాటి' సినిమా ఫేమ్ చైత్ర జె. అచార్ తీవ్రంగా స్పందించారు. పోలీసు శాఖకు చెందిన వ్యక్తిగా భావిస్తున్న ఒక నెటిజన్ తనకు పంపిన అసభ్యకరమైన సందేశాలను ఆమె స్క్రీన్‌షాట్లతో సహా బయటపెట్టారు. ఈ విషయమై బెంగళూరు సిటీ పోలీసులను ట్యాగ్ చేస్తూ సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే చైత్ర అచార్, ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోషూట్ చిత్రాలను పంచుకున్నారు. అయితే, 'మహేష్ హోసమని' అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఆమె ఫోటోలపై అత్యంత అసభ్యకరమైన కామెంట్లు వచ్చాయి. సదరు వ్యక్తి ప్రొఫైల్ పిక్చర్‌లో పోలీస్ యూనిఫామ్‌లో ఉన్న ఫోటో ఉండటంతో నటి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆ సందేశాల స్క్రీన్‌షాట్లను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేస్తూ, గౌరవనీయులైన బెంగళూరు సిటీ పోలీస్, ఈ వ్యక్తి మీ శాఖకు చెందినవాడేనని భావిస్తున్నాను, ఆయన అడిగిన ఈ అసభ్యకరమైన ప్రశ్నకు దయచేసి సమాధానం ఇవ్వగలరా అంటూ చైత్ర ప్రశ్నించారు.

తమ చాటింగ్‌ను నటి బహిర్గతం చేయడంతో సదరు వ్యక్తి ఒక్కసారిగా దిగొచ్చాడు. చైత్రకు క్షమాపణలు చెబుతూ మరో సందేశం పంపాడు. తాను పొరపాటున అలా చేశానని, తానేమీ చెడ్డవాడిని కాదని, పైగా ఆమెకు పెద్ద అభిమానిని అంటూ కవర్ చేసుకునే ప్రయత్నం చేశాడు. ఆ పోస్ట్‌ను డిలీట్ చేయాలని, లేదంటే తన ఉద్యోగానికి ముప్పు వస్తుందని బ్రతిమాలాడు. అయితే, నటి చైత్ర ఆ క్షమాపణల సందేశాన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేస్తూ గట్టిగా నిలదీశారు. తప్పు చేసేటప్పుడు లేని భయం, ఇప్పుడు ఉద్యోగం పోతుందనగానే వచ్చిందా అని ఆమె ప్రశ్నించారు. సినిమా ఇండస్ట్రీలో ఉండే మహిళల పట్ల, నటీమణుల పట్ల కొందరు చూపే ద్వంద్వ నీతిని ఆమె ఎండగట్టారు. సాధారణంగా ఇలాంటి కామెంట్లను చాలామంది లైట్ తీసుకుంటారు, కానీ చైత్ర మాత్రం వెనక్కి తగ్గకుండా నేరుగా స్పందించి నెటిజన్ల ప్రశంసలు అందుకుంటున్నారు. కన్నడ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న చైత్ర అచార్, ప్రస్తుతం ఇతర భాషల్లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రాబోతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఫౌజీ' లో ఆమె ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

# 'కరుప్పు' ఘన విజయంపై విజయ్ దేవరకొండ ప్రశంసలు.. ధన్యవాదాలు తెలిపిన త్రిష!





కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రలో, నటి త్రిష కథానాయికగా, ప్రముఖ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. తమిళంలో 'కరుప్పు' గా, తెలుగులో 'వీరభద్రుడు' గా విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ఈ చిత్రంపై, హీరో సూర్య నటనపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపించారు.


సినిమా విజయంపై విజయ్ దేవరకొండ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "సూర్య అన్న నటించిన 'కరుప్పు' (తమిళం), 'వీరభద్రుడు' (తెలుగు) చిత్రాలకు ప్రేక్షకుల నుండి వస్తున్న అపారమైన ప్రేమాభిమానాలను చూడటం చాలా సంతోషంగా ఉంది. థియేటర్లలో ఈ సినిమా సాధిస్తున్న విజయం చాలా పెద్దదని వింటున్నాను. ప్రతి సంవత్సరం వెండితెరపై తన అద్భుతమైన నటనతో, సినిమా కోసం సర్వస్వం ధారపోసే సూర్య అన్నకు ఈ విజయం దక్కడం ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. థియేటర్లలో ప్రేక్షకుల కేరింతలు, సందడి చూస్తుంటే మా అందరి హృదయాలు సంతోషంతో నిండిపోతున్నాయి అని విజయ్ పేర్కొన్నారు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు సూర్య అన్నకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ సక్సెస్ తర్వాత మీరు హ్యాపీగా ఒక మంచి హాలిడే ట్రిప్‌కు వెళ్లండి. అలాగే దర్శకుడు ఆర్జే బాలాజీకి, నా ప్రియమైన త్రిషకు నా అభినందనలు" అంటూ విజయ్ దేవరకొండ చిత్ర బృందాన్ని కొనియాడారు.

### విజయ్‌కు థాంక్స్ చెప్పిన త్రిష!

సూర్య సినిమా విజయాన్ని అభినందిస్తూ విజయ్ దేవరకొండ చేసిన ఈ పోస్ట్‌పై చిత్ర కథానాయిక త్రిష వెంటనే స్పందించారు. విజయ్ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ.. "థాంక్యూ సో మచ్ విజయ్ దేవరకొండ" అంటూ తన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం విజయ్ దేవరకొండ చేసిన ఈ పోస్ట్, దానికి త్రిష ఇచ్చిన రిప్లై సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# వ్యూస్ కోసం దిగజారొద్దు..

## జర్నలిస్టులకు మాళవిక మోహనన్ స్ట్రాంగ్ కౌంటర్



ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడు మీడియా ప్రతినిధులు అడిగిన కొన్ని ప్రశ్నలపై ప్రముఖ నటి మాళవిక మోహనన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నిన్న తాను ఒక కార్యక్రమానికి హాజరయ్యానని, తమిళనాడు మీడియా మరియు జర్నలిస్టుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉన్నప్పటికీ, అక్కడ జరిగిన సంఘటన తనను బాధించిందని ఆమె పేర్కొన్నారు. నిన్నటి ఈవెంట్‌లో ఒకరిద్దరు రిపోర్టర్లు పదే పదే చాలా అసభ్యకరమైన, అనవసరమైన ప్రశ్నలు అడిగారని, కేవలం వ్యూస్, పాపులారిటీ కోసమే వారు అలా ప్రవర్తించారని ఆమె మండిపడ్డారు.

దళపతి విజయ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయనతో తనకు గత ఏడేళ్లుగా మంచి పరిచయం ఉందని మరియు ఆయనపై తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. విజయ్‌ని తన మంచి స్నేహితుడిగా భావించడానికి తాను ఎప్పుడూ గర్వపడతానని, ఒక నటుడిగా మరియు వ్యక్తిగా ఆయన సాధించిన ఎదుగుదలను, అద్భుతమైన ప్రయాణాన్ని పక్కనుండి చూడటం ఒక గొప్ప అనుభూతి అని ఆమె వివరించారు. భవిష్యత్తులో జరిగే ప్రెస్ మీట్‌లలో లేదా మీడియా సమావేశాలలో సెలబ్రిటీలను గౌరవిస్తూ, మర్యాదపూర్వకంగా ప్రశ్నలు అడగాలని, అది అందరికీ మంచిదని ఆమె కోరారు.


# జస్ట్ వావ్.. 'పెద్ది' ట్రైలర్‌పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. కాగా, ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.

ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు.

ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. "చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి" అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. "సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది" అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం యొక్క ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.







# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.



"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

ఆదివారం

# ఆరోగ్య ధాత్రి

## బరువు తగ్గేందుకు ఉపకరించే పానీయాలివే..!

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌కు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరుగుతున్నది. అయితే భోజన సమయాల మధ్య విరామంలో నిర్ధిష్ట పానీయాలను తీసుకోవడం ద్వారా జీవక్రియల వేగం పెరిగి, ఆకలి తగ్గించడంతో పాటు హైడ్రేషన్ లెవెల్స్ సరిగ్గా మెయింటెన్ చేసేందుకు ఉపకరిస్తుంది. ఈ డ్రింక్స్‌తో బరువు తగ్గే ప్రక్రియ కూడా సులభతరమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్‌ను అనుసరిస్తూనే ఈ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు. జీవక్రియలు వేగం పుంజుకునేందుకు తగినంత నీరు తీసుకోవడం తప్పనిసరి. నీరు అధికంగా తీసుకోవడం ద్వారా ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉండటంతో అతిగా తినేందుకు మొగ్గుచూపరు. ఇక కెటచిన్స్, కేఫిన్ వంటి మెటబాలిజం ప్రేరేపించి, కొవ్వును కరిగించే పదార్థాలు పుష్కలంగా ఉండే గ్రీన్ టీ శరీరానికి మేలు చేస్తుంది.

మీల్స్ మధ్య గ్రీన్ టీ తీసుకోవడం ద్వారా బరువు తగ్గవచ్చు. ఇక బ్లాక్ కాఫీ షుగర్, క్రీమ్ లేకుండా తీసుకుంటే తక్కువ క్యాలరీలు, కేఫిన్ అధికంగా ఉండటం వల్ల మెటబాలిజం మెరుగై బరువు తగ్గేందుకు ఉపకరిస్తుంది. తక్షణ శక్తినిచ్చే కొబ్బరి నీళ్లు కూడా బరువు తగ్గేందుకు, మెటబాలిజం వేగం పుంజుకునేందుకు ఉపకరిస్తాయి. ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ అనుసరించే సమయంలో తీసుకోవాల్సిన పానీయాల విషయానికి వస్తే..

**వాటర్‌జి**
**గ్రీన్ టీ**
**బ్లాక్ కాఫీ**
**వాటర్ సైడర్ వినిగర్ వాటర్**
**హెర్బల్ టీ**
**ఎలక్ట్రోలైట్ వాటర్**
**కొబ్బరి నీరు**
**లెమన్ వాటర్**





## పిల్లల్లో మైగ్రేన్ నివారణ ఇలా

మైగ్రేన్ (పార్శ్వపునొప్పి) చిన్నపిల్లలకు ఓ సవాలు లాంటిది. పార్శ్వపునొప్పి కారణంగా బడి వేళల్లో పిల్లలు చాలా ఇబ్బందిపడతారు. తరగతిలో ఏకాగ్రత కుదరదు. మూడ్ పాడైపోతుంది. దీన్ని తట్టుకోవడం పిల్లలకు తలకుమించిన పనైపోతుంది. కొన్ని చిట్కాలను అనుసరిస్తే పిల్లలు మైగ్రేన్ బాధ, అసౌకర్యం నుంచి తప్పించుకోవచ్చు.

కారణాలు గుర్తించాలి

మైగ్రేన్ కొన్ని ప్రత్యేకమైన కారణాల వల్ల వస్తుంది. తీవ్రమైన కాంతి, పెద్ద శబ్దాలు, శరీరంలో డీహైడ్రేషన్ వంటివాటితోపాటు చాక్లెట్లు, ప్రాసెస్ చేసిన పదార్థాలతో తయారుచేసిన స్నాక్స్ లాంటివీ కారణం కావొచ్చు. వీటిని గుర్తించి తగినచర్యలు తీసుకోవాలి. తీవ్రమైన కాంతినిచ్చే బల్బులకు దూరంగా కూర్చోవడం, తక్కువ శబ్దం వచ్చేలా పరిసరాలను మార్చుకోవడంతో బడి వేళల్లో మైగ్రేన్ ముప్పును తగ్గించుకోవచ్చు.

### తగినంత హైడ్రేషన్

పిల్లలు తరగతులు, ఆటల్లో పడిపోయి సరిగ్గా నీళ్లు తాగడం మర్చిపోతారు. కాబట్టి బడికి వెళ్లేటప్పుడు నీళ్లసీసా వెంట తీసుకెళ్లమని గుర్తుచేయాలి. రోజులో తరచుగా నీళ్లు తాగుతూ ఉండమని సూచించాలి. బడిలో కూడా నీళ్లు తాగడానికి విరామం ఇవ్వాలి. శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉంటే తలనొప్పికి ఆస్కారం ఉండదు.

### విరామం తీసుకోవాలి

తలనొప్పిగా అనిపించినప్పుడు పిల్లలు కాసేపు విరామం తీసుకోవాలి. నిశ్శబ్దంగా ఉండే ప్రదేశంలో కూర్చోవాలి. నొప్పి పోయేవరకు కండ్లకు విశ్రాంతినివ్వాలి.

### ఉపశమన పద్ధతులు

మైగ్రేన్స్‌కు ఒత్తిడి కూడా ఓ కారణమే. బళ్లలో కూడా పిల్లలకు ఒత్తిడి వాతావరణం ఉంటుంది. కాబట్టి, గట్టిగా గాలి పీల్చుకోవడం, విజువలైజ్ చేసుకోవడం లాంటి వ్యాయామాలను పిల్లలు చేస్తూ ఉండాలి. దీంతో ఒత్తిడి కాస్త తగ్గిపోతుంది. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఆరోగ్యకరమైన స్నాక్స్

తిండి సరిగ్గా తినకపోవడం, చక్కెరలు ఉన్న ఆహారం, ప్రాసెస్డ్ చిరుతిండ్లు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అందుకని పిల్లలకు ఆరోగ్యకరమైన పోషకాలతో కూడిన ఆహారాన్నే పెట్టాలి. మెగ్నీషియం పుష్కలంగా ఉండే గింజలు, ఆకుకూరలు లాంటివి మైగ్రేన్‌ను నివారిస్తాయి. మంచి ఆహారాన్ని నియమిత వేళల్లో తీసుకుంటే తలనొప్పి ముప్పు తగ్గిపోతుంది.



## శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.

### ఓ పాఠకురాలు

వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు. ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

## రాగులు తింటే ఎన్నో లాభాలు?



రాగులు చిరు ధాన్యాలలో ఒకటి. వీటిని ఫింగర్ మిల్లెట్ అని పిలుస్తారు. రాగులలో కాల్షియం, ఐరన్ తో పాటూ బోలెడు పోషకాలు ఉంటాయి. కొన్ని ప్రాంతాలలో రాగులను రాగి సంగటి, రాగి అంబలి తయారు చేసుకుని తీసుకుంటారు. మరికొందరు రాగి రొట్టెలు, రాగి లడ్డులూ, రాగి పిండితో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసుకుని తింటారు. అయిచే రాగులను ఆహారంలో తీసుకుంటే కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..

రాగులలో ఐరన్, కాల్షియం, ప్రోటీన్, భాస్వరం, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని చేకూర్చుడంతో పాటూ మలబద్ధకాన్ని నివారిస్తుంది.

రాగులు సహజమైన గ్లూటెన్ ఫ్రీ ఆహారం. గ్లూటెన్ సైడ్ ఎఫెక్ట్స్ లేదా అలెర్జీ ఉన్నవారు, ఉదరకుహుర వ్యాధి ఉన్నవారు రాగులను తీసుకోవచ్చు. ఇది పోషకాల శోషణను పెంచుతుంది. పాలు తీసుకోలేని వారు రాగులు తీసుకోవండ వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. కాల్షియం, పాస్ఫరస్, మెగ్నీషియం ను ఇది అందిస్తుంది.

రాగులలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఈ కారణంగా ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న ఫీల్ ఇస్తుంది. అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది.

మధుమేహం ఉన్నవారికి రాగులు చాలా అద్భుతమైన ధాన్యం. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ కార్బోహైడ్రేట్స్ ను నెమ్మదిగా గ్రహించేలా చేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ బ్యాలెన్స్‌గా ఉండటంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే అమైనో యాసిడ్స్ ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుంది.

రాగులలో పాలీఫెనాల్స్, టానిన్లు, ఫైటేట్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, మెదడు దెబ్బతినడానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడంలో సహాయపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం..
## సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!



శావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు%ొ% మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్. ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ొ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూలీ రంగులంత వైవిధ్యం.

ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ొ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు



ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది.

ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.

ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.

ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది.

నిండైన రంగుల్లో






సాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.

ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.

రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

## రోజూ ఒక అరటిపండును నెల రోజులు వరుసగా తినండి..



అరటి పండ్లు పోషకాహారంలో భాగంగా తీసుకుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తినగలిగే పండు అరటి పండే. అరటిపండ్లలో విటమిన్-బి3, బి6, బి12 వంటి పోషకాలు

ఉంటాయి. ఇవి మాత్రమే కాకుండా మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. రోజూ ఒక అరటిపండును నెల రోజులు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఊహించని ఫలితాలు ఉంటాయని, కొన్ని వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు ఆహార నిపుణులు. అవేంటో తెలుసుకుంటే..

అరటి పండును నెలరోజులు తింటే..

అరటిపండును ఒక నెలపాటు నిరంతరం తినడం వల్ల పొట్టకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఇది జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకానికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

అరటిపండు బీపీని అదుపులో ఉంచుతుంది. రోజూ ఒక అరటిపండు తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇది మూత్రపిండాల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అరటిపండు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి.

పోషకాలు..

ఒక మీడియం సైజ్ అరటిపండును రోజూ తింటే దాన్నుండి లభించే పోషకాలు కింది విధంగా ఉంటాయి.


కేలరీలు.. 105
కార్బోహైడ్రేట్స్.. 27గ్రాములు
ఫైబర్.. 3 గ్రాములు
చక్కెరలు.. 14 గ్రాములు
ప్రోటీన్.. 1గ్రాము
సోడియం.. 1.18 మి.గ్రా
పొటాషియం.. 4.22మి.గ్రా

అరటిపండులో కొవ్వులు ఏమీ ఉండవు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

## రోజూ ఉదయాన్నే ఓట్ మీల్ తింటే ఏం జరుగుతుంది?

### ఆహార నిపుణులు చెప్పిన నిజాలివీ..!



ఆహారం శరీరానికి శక్తి వనరు. ప్రతి ప్రాణికి ఆహారం తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే ఆరోగ్యకరమైన ఆహారంలో చాలా ఎంపికలు ఉన్నాయి. వాటిలో ఓట్ మీల్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో డైటింగ్ చేసేవారు ఎక్కువగా ఓట్ మీల్ ను తీసుకుంటున్నారు. అయితే ఓట్ మీల్ ను ప్రతి రోజూ ఉదాయాన్నే తీసుకుంటే చాలా ప్రయోజనాలు ఉంటాయని ఆహార నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుంటే..

### పోషకాలు..

ఓట్ మీల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, జింక్, మెగ్నీషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి పోషణను ఇస్తాయి.

### జీర్ణశక్తి..

ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను సాఫీగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ ఓట్ మీల్ తీసుకునే వారి జీర్ణశక్తి బలంగా ఉంటుంది.



### బరువు..

బరువు తగ్గాలని అనుకునేవారు ఓట్ మీల్ తీసుకుంటే చాలా మంచిది. ఇందులో ఉండే ఫైబర్ ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఓట్ మీల్ లో భాగంగా తీసుకునే పండ్ల వల్ల శరీరానికి అదనపు ఫైబర్, విటమిన్లు కూడా అందుతాయి. ఇవన్నీ బరువు తగ్గడంలో సహాయంగా ఉంటాయి.

### గుండె ఆరోగ్యం..

ఓట్ మీల్ లో కరికే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఎనర్జీ..

ఓట్ మీల్ లో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఓట్ మీల్ తీసుకుంటే రోజంతా ఎనర్జిటిక్ గా ఉండవచ్చు.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)







# ఆర్థిక కార్యాచరణ అత్యావసరం!

## ఎన్నికల విజయానికంటే ఆర్థిక సంక్షోభమే పెద్ద సవాల్

డెస్క్, నేటిధాత్రి:
నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బీజేపీలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్‌లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బీజేపీలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బీజేపీ సిద్ధంగా లేదు. ఎందుకంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం, ఆర్థిక వ్యవస్థ రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాలను ఎదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి.

ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపివేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనమవుతుందన్న కఠోర సత్యాన్ని మోదీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకువస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోదీ గుర్తించడం లేదు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలైన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కనిపించడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచిపోయింది. హోర్మూజ్ జలసంధి వద్ద అమెరికా, ఇరాన్‌లు పట్టుబిగించాయి.

బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉండగా, రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉంది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని విలువ పడిపోతూనే ఉంది. దీనికి కారణం ఇబ్బడిముబ్బడిగా జరుగుతున్న దిగుమతులేనని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5 శాతంగా ఉండగా, ఆహార ద్రవ్యోల్బణం 4.33 శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా, కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంది. డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3 శాతంగా ఉంది.

ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ, మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటు ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహార ధాన్యాల దిగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మన వద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి.

అలాగే అన్ని విషయాల్లోనూ పొదుపు పాటించాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరం. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అన్నింటికంటే ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం నియంత్రణ అవసరం. ఈ విషయంలో పాలకులు, ముఖ్యంగా ప్రధాని మోదీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది.

అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణమవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబించాల్సిందే. ఇవన్నీ కూడా అత్యవసర చర్యల కింద అమలు కావాలి.

రూపాయి మారకం రేటును స్థిరీకరించకపోతే మన విదేశీ మారక నిల్వలు హరించుకుపోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపడేందుకు అవసరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు, సలహాలు తీసుకోవాలి.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి.

మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతేగానీ కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోదీ త్వరగా గుర్తిస్తే మంచిది.

# భోజ్‌శాల వద్ద భద్రత కట్టుదిట్టం

## హైకోర్టు తీర్పుతో జిల్లా యంత్రాంగం చర్యలు

భోపాల్, నేటిధాత్రి:
భోజరాజు కాలంలో ఏర్పాటు చేసిన భోజ్‌శాల కాలక్రమంలో ఇస్లామిక్ దాడుల్లో కనుమరుగైంది. దానిని ముస్లింలు స్వాధీనం చేసుకున్నారు. ఆనాటి నుంచి ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. ఇది సరస్వతీమాత ఆలయమనే హిందువుల విశ్వాసం. తాజాగా మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల కాంప్లెక్స్ హిందూ ఆలయానికి చెందుతుందని ఆ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. మసీదు నిర్మాణం కోసం ముస్లింలు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

ఈ మేరకు జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ సరస్వతీదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆలయాన్ని సందర్శించే ప్రజలకు తగిన వసతులు కల్పించాలని సూచించింది.

భోజ్‌శాల కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ చారిత్రక కట్టడం పరిరక్షణ, భద్రత, మతపరమైన ఆచారాల నియంత్రణకు సంబంధించి పురావస్తు శాఖకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. 1958 నాటి ఏఎస్ఐ చట్టం ప్రకారం ఈ ఆస్తుల బాధ్యతలను ఏఎస్ఐ నిర్వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది.

భోజ్‌శాల ఆలయ వ్యవహారాలు, పరిపాలనపై కేంద్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ సంయుక్తంగా తుది నిర్ణయం తీసుకుంటాయని పేర్కొంది. భవిష్యత్తులో ఈ కట్టడం చారిత్రక నేపథ్యం దెబ్బతినకుండా ఏఎస్ఐ పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది.

పురావస్తు శాఖ ఇటీవల సమర్పించిన రెండు వేల పేజీల సర్వే నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. మసీదు నిర్మాణానికి ముందే అక్కడ పర్మార్ రాజుల కాలం నాటి ఆలయం ఉండేదని, పాత ఆలయ భాగాలతోనే మసీదు నిర్మించారని పురావస్తు శాఖ నివేదికలో పేర్కొంది. ఈ ఆధారాలనే ధర్మాసనం ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది.

అయితే ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సవాలు చేస్తామని ముస్లిం గ్రూపులు ప్రకటించాయి. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేస్తుందన్న విశ్వాసం తమకు ఉందని ఎఐఎంఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

కోర్టు తీర్పు నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ధార్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధార్‌లోని భోజ్‌శాల ఆలయం-కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ పరిసరాల్లో దాదాపు 1,200 మంది పోలీసులను మోహరించారు. వివాదాస్పద ప్రాంతాల్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు.

సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధార్ కలెక్టర్ రాజీవ్ రంజన్ మీనా హెచ్చరించారు.

# నీట్ పేపర్ లీకుకు మరొకరు బలి

## ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

జయపూర్, నేటిధాత్రి:
నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ లీక్ వల్ల పరీక్ష రద్దవడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా రాజస్థాన్‌లోనూ ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ పరీక్షలో 650 మార్కులు వస్తాయని తన కుమారుడు చెప్పాడంటూ అతడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఝున్‌ఝున్ జిల్లాకు చెందిన ప్రదీప్ మహిచ్ తన ఇద్దరు సోదరులతో కలిసి సికార్‌లో నివసిస్తున్నాడు. అక్కడే నీట్ పరీక్ష కోసం ఓ ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నాడు. మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్ష రాశాడు. అయితే శుక్రవారం మధ్యాహ్నం అతడు తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

దీన్ని గమనించిన అతడి సోదరి వెంటనే స్థానికుల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నీట్ పరీక్షను బాగా రాసినట్లు తన కుమారుడు చెప్పాడని, 650 మార్కులు వస్తాయన్నాడని ప్రదీప్ తండ్రి పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ సీటు ఖాయమనే గట్టి నమ్మకంతో ఉన్నాడంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష రద్దవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష రద్దు నేపథ్యంలో ఢిల్లీ, యూపీల్లోనూ విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు.

# రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టులో ఊరట

## ఈడీ స్వతంత్రంగా పనిచేయడం లేదన్న వాద్రా

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
షికోపూర్ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట లభించింది. ఈ కేసు విచారణలో భాగంగా కోర్టు ఆయనకు ఒక ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది.




ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడుతూ దేశ న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీరుపై వాద్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

'ఈడీ స్వతంత్రంగా పనిచేయడం లేదు. ఆ సంస్థను కేంద్ర ప్రభుత్వమే వెనుక ఉండి నడిపిస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకే అది ముందుకు సాగుతోంది. ఈడీ వైపు నుంచి జరుగుతున్నది ఎంతమాత్రం న్యాయం కాదు. కేసు దర్యాప్తునకు నేను ఎప్పుడూ సహకరిస్తూనే ఉంటా. నేను ఎక్కడికీ పారిపోలేదు, ఇక్కడే ఉన్నాను. నా వద్ద దాచడానికి ఏమీ లేదు. దర్యాప్తు సంస్థలు అడిగే అన్ని ప్రశ్నలకూ సమాధానమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా. ఎలాంటి పరిస్థితులనైనా, చట్టపరమైన సవాళ్లనైనా ఎదుర్కొనే పూర్తి సామర్థ్యం నాకు ఉంది' అని రాబర్ట్ వాద్రా అన్నారు.




# బంగారం ధరల్లో పతనం




## పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు అమెరికా రుణ పత్రాలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి.

గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది.

దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్క్ దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది.


ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపాయి మారకం రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి.

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరగడం, డాలర్ బలోపేతం, దేశీయంగా ధరలు మరింత ఎగబాకవచ్చన్న ఆందోళనలు ఇందుకు ప్రధాన కారణమయ్యాయి. అయితే భారతీయ రిజర్వు బ్యాంకు జోక్యంతో రూపాయి మళ్లీ కాస్త కోలుకుంది. దాంతో డాలర్‌తో మారకం రేటు 17 పైసల నష్టంతో రూ.95.81 వద్ద ముగిసింది. ఇది కనిష్ఠ ముగింపు స్థాయి కూడా. గురువారం సెషన్‌లో డాలర్‌తో రూపాయి మారకం రేటు 2 పైసలు లాభపడి రూ.95.64 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా ఆరు ప్రధాన కరెన్సీలతో పోలిస్తే డాలర్ సూచీ 0.34 శాతం పెరిగి 99.15 స్థాయిలో ట్రేడైంది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్ ధర ఒక దశలో 3.14 శాతం పెరిగి 109.04 డాలర్లకు చేరుకుంది.

ఆరు రోజుల్లో 2 శాతం తగ్గుదల: గడిచిన ఆరు ట్రేడింగ్ సెషన్లలో డాలర్‌తో రూపాయి మారకం విలువ దాదాపు 2 శాతం క్షీణించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 6 శాతానికి పైగా పతనమైంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, దాంతో చమురు ధరలు 100 డాలర్ల పైకి ఎగబాకడం, మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ, ద్రవ్యోల్బణ భయాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహం తగ్గడం వంటి అంశాలు మన కరెన్సీపై ఒత్తిడి పెంచాయని విదేశీ మారక ద్రవ్య వర్గాలు పేర్కొన్నాయి.

కాగా రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మీరే అసెట్ షేర్‌ఖాన్ పరిశోధనా విభాగ విశ్లేషకుడు అనూజ్ చౌదరి అన్నారు. మున్ముందు సెషన్లలో డాలర్-రూపాయి మారకం రేటు రూ.95.60-96.20 శ్రేణిలో కదలాడవచ్చన్నారు.

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని తెలిపారు.

భారత్‌లో ఒకప్పుడు కేవలం నాలుగు యూనికార్న్ సంస్థలే ఉండేవని, ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల రంగంలోనూ భారత్ ముందడుగు వేసిందని, ఆ దిశగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం చేస్తూ, వారితో మాట్లాడారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ప్రతిసారి మాట్లాడినప్పుడు ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసిస్తారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు.

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం నాలుగు యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరు' అని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న విషయం ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లుగా అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని భావిస్తున్నాను. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు.

నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎప్పటికీ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి.

కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యాయని మానవ చరిత్ర చెబుతోంది. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి. కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు.

సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని పేర్కొన్నారు.



# ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత

- 22నాటి మ్యాచ్ కోసం నకిలీ యాప్‌లు
- జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన సీపీ

హైదరాబాద్, నేటిధాత్రి:
మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

'సోషల్ మీడియాలో ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన "డిస్ట్రిక్ట్" యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్లపై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి' అని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

# విషాదకర ఘటన

## బోరుబావిలో పడ్డ మనవడు ... రక్షించబోయిన తాత మృతి



నల్లగొండ, నేటిధాత్రి:
మిర్యాలగూడ మండలంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మనుమడిని కాపాడబోయి తాత మృతిచెందిన విషాద సంఘటన మిర్యాలగూడ రూరల్ మండలం యాదగిరిపల్లిలో చోటుచేసుకుంది.

మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బోరు బావి పక్కన సుమారు 12 అడుగుల గోతి ఏర్పడింది. గ్రామానికి చెందిన వెంకన్న శనివారం ఉదయం తన కూతురు పిల్లలు హేమాన్ష్, లోహితను పొలం వద్దకు తీసుకెళ్లాడు. పనులు చేస్తుండగా మనుమడు హేమాన్ష్ ఆడుకుంటూ బోరు పక్కన ఏర్పడిన గుంతలో పడిపోయాడు.

అది గమనించిన వెంకన్న బాలుడిని పైకి తీసే క్రమంలో తాను జారి తలక్రిందులుగా గుంతలో ఇరుక్కుపోయాడు. పైకి లేచేందుకు ప్రయత్నించినా లేవలేకపోవడంతో గమనించిన మనుమరాలు భయపడి సమీపంలో ఉన్న రైతులకు విషయం చెప్పింది. వారు బోరు గుంత వద్దకు వచ్చి వెంకన్నను, పిల్లవాడిని రక్షించే ప్రయత్నం చేశారు. రూరల్ ఎస్ఐకి సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ఓ యువకుడి సాయంతో ఇద్దరినీ గుంత నుంచి వెలికితీశారు. వైద్య పరీక్షల కోసం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలిస్తుండగా వెంకన్న మృతి చెందాడు. బాలుడు సురక్షితంగా ఉన్నాడు.

నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు బోరుబావిలో పడ్డాడు. విషయం తెలిసిన వెంటనే బాలుడి తాత వెంకన్న అక్కడకు చేరుకుని చిన్నారిని రక్షించేందుకు బోరుబావిలోకి దిగాడు. ఈ క్రమంలో బోరుబావిలో వెంకన్న తలకిందులుగా ఇరుక్కుపోయాడు. దీంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పోలీసు బృందం ఎంతో శ్రమించి తాత, మనవడిని బయటకు తీశారు. వెంటనే ఇద్దరినీ స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే బోరుబావిలో తలకిందులుగా ఇరుక్కోవడంతో ఊపిరాడక వెంకన్న తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు.

ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మనవడిని రక్షించబోయి తాత ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999